


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం 19 ఫిబ్రవరి 2026


## పూర్వవైభవం రానున్న ...

# గురుపాదగుట్ట శివాలయం

➩గతమెంతో ఘనం... ప్రస్తుతం మళ్లీ ఆదరణకు నోచుకోనున్న శివాలయం ఉత్సవాలు ప్రారంభం

➩ఈ నెల 20న కల్యాణోత్సవం, బండ్ల ఊరేగింపు



**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**

ఒకవెలుగు వెలిగి నిత్యపూజలందుకున్న పెద్దశంకరంపేట పట్టణానికి సమీపంలో ఉన్న గురుపాదగుట్టపై గల శివాలయం నిరాదనకు గురై ప్రస్తుతం మళ్లీ పూర్వవైభవం రానున్నడంతో పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అలనాడు ఎంతో పేరు ప్రఖ్యాతిలు గడించిన ఈదేవాలయం దూపదీప నైవేద్యాలకు నోచుకోకుండా పోవడంతో పట్టణానికి చెందిన ఆలయ ధరకర్త బల్రాం సంగమేశ్వర్ ముందుకువచ్చి 35 ఏళ్లుగా శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని పునర్నిర్మాణం చేసి ఆలయానికి పూర్వవైభవం తీసుకువచ్చాడు దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ ఆలయం ఇప్పటి వరకు శిథిలావస్థలో ఉంది. గత 35 ఏళ్ల క్రితం ఇక్కడి శివాలయం వద్ద మహాశివరాత్రి సందర్భంగా జాతర, బండ్ల ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగాయి. కాలక్రమేన ఆలయం శిథిలావస్థకు చేరుకుంది. ఆలయం, పక్కనే ఉన్న మండపం, ఆంజనేయ ఆలయం, నూతనంగా నిర్మిస్తున్న నగేంద్రుడు, నవగ్రహ ప్రతిష్ట, ద్వజస్థంబ

మిగతా 2 లో..

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మున్సిపల్ పాలకవర్గం పనిచేయాలి

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో నిర్మలా జగ్గారెడ్డి




సదాశివపేట మున్సిపల్ చైర్మన్ గా మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిరు ల బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ లను ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం లో మున్సిపల్ పాలక వర్గం ఎల్లప్పుడూ ముందుడాలని సూచించారు. అభివృద్ధి నిధులను సక్రమంగా వినియోగిస్తూ పట్టణాభివృద్ధి కి పాటుపడాలన్నరు. ఈ కార్యక్రమం లో సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మునిపల్లి సత్యనారాయణ, చిరు, అరుణ్, శరత్ తదితరులు

మిగతా 2 లో..

## భూ భారతి సర్వేతో భూ సమస్యలకు పరిష్కారం



8 లో..

## కష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు....

**రామాయంపేట మేజర్ న్యూస్**

7 లో..

## కొండపోచమ్మ రిజర్వాయర్ నుండి హల్దీ ప్రాజెక్ట్ కు తక్షణం నీటి విడుదల చేయాలి

6 లో..

## ప్రత్యేక తరగతుల ద్వారా

# ఉత్తమ విద్యా ప్రమాణాలు

పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలకు దోహదపడతాయి

విద్యార్థుల మధ్యాహ్న భోజనం అందించే విషయంలో నిబంధనలు పాటించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**కౌడిపల్లి మేజర్ న్యూస్:**

కౌడిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం నాడు జిల్లా కలెక్టర్ సందర్శించారు. ముందుగా పాఠశాల పరిసరాలను పరిశీలించి అనంతరం విద్యార్థుల కోసం సిద్ధం చేస్తున్న మధ్యాహ్న భోజనం మెనూ ఆహార పదార్థాలను పరిశీలించారు. తరగతి గదులలో పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సబ్జెక్టుల వారీగా ప్రశ్నల రూపంలో అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మ ా ట్ల ా డ ు త ా విద్యార్థులకు మధ్యాహ్న



మిగతా 2 లో..

## బాల్య వివాహాల నిర్మూలన

# అందరి బాధ్యత

## అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత అని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్, విజన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళాశిశు



మిగతా 2 లో..

## పూర్వవైభవం రానున్న...

# గురుపాదగుట్ట శివాలయం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రతిష్ట కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. 35 ఏళ్ల తర్వాత శివరాత్రి ఉత్సవలను వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 19న పుణ్యహ వచనం, రుద్రాభిషేకం, ఆకుల పూజ, అన్నపూజ, ఈనెల 20న పార్వతీ, పరమేశ్వరుల కల్యాణోత్సవం, బండ్ల ఊరేగింపు, అమ్మవారికి ఓడిబియ్యం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కట్టమైసమ్మ గురుపాదగుట్ట ఆలయ కమిటీ అధ్యక్షులు గుజ్జరి కనకరాజు తెలిపారు. మళ్లీ ఈఆలయం పునరుద్ధరణ కావడంతో ఈఏడాది ఉత్సవాలు వైభవంగా నిర్వహించెందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు గుజ్జరి కనకరాజు తెలిపారు...

ఆలయ చరిత్ర

పూర్వీకుల కథనం ప్రకారం దాదాపు మూడు దశాబ్దాల క్రితం పట్టణంలో బిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న జంగమయ్యకు పరమేశ్వరుడిని ప్రసన్నం చేసుకోవాలనే ఆలోచన వచ్చింది. పెద్దశంకరంపేట పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న అటవీ ప్రాంతంలో జంగమయ్య తపస్సు చేయాలనుకున్నాడు. ఈ అటవీ ప్రాంతంలోనే చెరువు ఉండటంతో ప్రతీరోజు స్నానమాచరించి ఒకగుట్టపై జంగమయ్య పరమేశ్వరుడిని ప్రసన్నం చేసుకోవడం కోసం తపస్సుచేశాడు. ఓ షావుకారు ఒక శివాలయం ధ్యానం కోసం ఓమండపాన్ని నిర్మించారు. ఆ విధంగా శివాలయం నిర్మితమవుతున్న సమయంలో జంగమయ్య (గురుపాదప్ప) గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్లో ఉన్న తనబంధు వర్గాన్ని ఆలయ నిర్మాణం విషయం తెలిసి పిలుపించుకున్నారు. శావార్చన కోసం నిరుపేద జంగమయ్యను పూజారిగా నియమించి ధూపదీప నైవేద్యం కోసం కొంత డబ్బు కెటాయించారు. గురుపాదప్ప ఆరోగ్యం క్షీణిస్తుండటంతో ఆలయ న్విహణను ఆయన కుమారుడు హిమగిరి మహరాజ్కు అప్పగించి ఆయన అక్కడే జీవసమాధి చేసుకున్నారు. ఈసమయంలో పెద్దశంకరంపేటను పాలిస్తున్న రాణిశంకరమ్మ ఈప్రాంతాన్ని సందర్శించి ఇక్కడి నుండి పట్టణంలో ఉన్న రాణి శంకరమ్మ గడికోటకు సొరంగమార్గం ఏర్పాటు చేసుకుంది. పేరుగాంచిన గురుపాదప్ప ఆలయంలో ప్రతీ శివరాత్రికి ఉత్సవాలు, తిరునాళ్లు, జాతర ఉత్సవాలు నిర్వహించేవారు. ఆ పిమ్మట ఈఆలయం రానురాను మరుగున పడటంతో పట్టించుకునేవారు కరువయ్యారు.



గురుపాదగుట్టకు పూర్వవైభవం

సుమారు 35 సంవత్సరాల క్రితం మరుగున పడ్డ జాతర, బండ్ల ఉత్సవాలు ఈ సంవత్సరం నిర్వహించెందుకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ముందుకువచ్చారు. అధ్యాత్మిక నిలయమైన గురుపాదగుట్ట దేవాలయంతో పాటు కట్టమైసమ్మ ఆలయం ఉండటంతో ప్రజలు ఆదివారం వింధు బోజనాలు ఎక్కువ సంఖ్యలో చేసుకుంటారు. ఈ ప్రాంతంలో ప్రజల కొంగుబంగారమైన కట్టమైసమ్మ తల్లి కొలువై ఉండటంతో పట్టణ ప్రజలు, శుక్ర, ఆది, మంగళ వారం విందు భోజనాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటారు. ప్రతి ఆదివారం వందలాది మంది దూరప్రాంతాల నుంచి మొక్కలు చెల్లించుకుంటున్నారు.

దేవాలయానికి దారి

పెద్దశంకరంపేట నుంచి రేగోడ్ వెళ్లే రహదారిలో పట్టనానికి రెండు కిలోమీటర్ల దూరంలో గురుపాదగుట్ట కమాన్ వద్ద దిగి ఒక్క పర్లాంగ్ నడుచుకంటే వెళ్లాలి. ఇక్కడ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని పలువురు కోరుతున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మున్సిపల్ పాలకవర్గం పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

పాల్గొన్నారు.

**అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి**

సదాశివపేట మండలం మద్దికుంట, ఏటి గడ్డ సంఘం, తంగెడుపల్లి గ్రామాలలో బుధవారం టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పర్యటించారు. ఏటి గడ్డ సంఘం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం మద్ది కుంట గ్రామం లో ఇందిరమ్మ ఇళ్ళ గృహ ప్రవేశాల తో పాటు గ్రామంలోని నూతనంగా నిర్మించబోయే స్కూల్ కాంపౌండ్ నిర్మాణానికి ఆమె భూమి పూజ నిర్వహించారు. అదేవిధంగా తంగేడుపల్లి గ్రామం లో సైతం స్కూల్ కాంపౌండ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ లు, నాయకులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి..)

సంక్షేమ శాఖ పర్యవేక్షణలో 'బాల్య వివాహము భారత్ 1- 100 రోజుల ప్రత్యేక కార్యక్రమం'లో భాగంగా మంగళవారం జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి తో కలిసి ప్రత్యేక ప్రచార వాహనాన్ని జెండా ఊపి అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వాహనంలోని మైక్ సదుపాయంతో గ్రామాలు, గిరిజన ప్రాంతాల్లో పర్యటిస్తూ బాల్యవివాహాలపై అవగాహన కల్పిస్తామన్నారు. బాల్యం ఎంతో విలువైన దశ అని, బాలబాలికలకు విద్య, ఆరోగ్యం, రక్షణ హక్కులు కల్పించడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. బాల్య వివాహాల వివరాలు తెలిస్తే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా చేయడంలో అందరూ బాధ్యత వహించాలని చెప్పారు. జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి మాట్లాడుతూ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా పాఠశాలలు, కళాశాలలు, గ్రామసభలు, ఆశ్రమ పాఠశాలలు, గిరిజన తండాల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శాఖ అధికారినీ హేమ భార్గవి, డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, జిల్లా బాలల సంరక్షణ అధికారి నాగరాజు, మహిళా శక్తి కేంద్ర కోఆర్డినేటర్ సంతోషి, విజన్ సంస్థ డైరెక్టర్ కైలాష్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్లు రాజు, శరత్ మరియు సిబ్బంది సంజీవ్, నవనీత పాల్గొన్నారు అదేవిధంగా జిల్లా బాలల సంరక్షణ సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు

# ప్రత్యేక తరగతుల ద్వారా ఉత్తమ విద్యా ప్రమాణాలు



(మొదటి పేజీ తరువాయి..)

భోజనం అందించే విషయంలో నిబంధనలు పాటించాలని రుచి సూచితో కూడిన ఆహార పదార్థాలు విద్యార్థులకు అందించాలన్నారు. ఈ సంవత్సరం పదవ తరగతి జిల్లాలో ఉత్తమ ఫలితాలు లక్ష్యంగా ముందుకు పోతున్నామని ప్రత్యేక తరగతులు నిర్వహించి సబ్జెక్టుల వారీగా సామర్థ్యాలను పెంపొందించి వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్య లక్ష్యంగా ప్రభుత్వం కార్పొరేట్ స్థాయిలో అనేక మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులు చదువుకునేలా పటిష్ట చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## జిల్లాస్థాయి ప్రతిభా పరీక్షకు జక్కాపూర్ విద్యార్థులు

**సిద్దిపేట మేజర్ న్యూస్:**

ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ మండల స్థాయిలో నిర్వహించిన భౌతిక రసాయన శాస్త్ర ప్రతిభా పరీక్షలో జక్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన ముగ్గురు విద్యార్థులు సారుగు హరికృష్ణ, అశ్విత్ రెడ్డి, సుశాంత్ లు వరుసగా ప్రధమ ద్వితీయ తృతీయ స్థానాలను కైవసం చేసుకుని జిల్లాస్థాయి ప్రతిభా పరీక్షకు ఎంపికైనట్లు స్కూల్ హెచ్ఎం కొమ్మూరి పద్మ బుధవారం తెలిపారు. ఈ ముగ్గురు విద్యార్థులు ఈనెల 23న సిద్దిపేటలో జరిగే జిల్లా స్థాయి ప్రతిభా పరీక్షలో పాల్గొననున్నారన్నారు. వారిని స్కూల్ మాజీ హెచ్ఎం షౌకత్ అలీ అభినందించారు. జిల్లాస్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరచాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. వీరు విజయం సాధించడానికి మార్గదర్శనం చేసిన భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు రాచకొండ రాజేందర్, అల్లాడి లక్ష్మీనర్సయ్య లను కూడా అభినందించారు.



# సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య

**రేజింతల్ ప్రైమరి స్కూల్ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తాం**
**మహేంద్రా ట్రాక్టర్ ప్లాంట్ హెడ్ వివిఎస్ రామ్**
**మహేంద్రా ట్రాక్టర్ ప్లాంట్, బీఏఐఎఫ్, ఎన్ జిఓ సహకారంతో తరగతి గదులు**





**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**
సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య ఉంటుందని, అందుకు విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను అందులో చేర్పించి భవిష్యత్ తరాలకు బాటలు వేయాలని జహీరాబాద్ మహీంద్రా ట్రాక్టర్ ప్లాంట్ హెడ్ వివిఎస్ రామ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జహీరాబాద్ మహీంద్రా ట్రాక్టర్ ప్లాంట్, బీఏఐఎఫ్, ఎన్ జిఓ సహకారంతో మండలంలోని రేజింతల్ ప్రైమరి స్కూల్, ఉర్దు మీడియం స్కూల్ లలో పెయింటింగ్, నేల మరమ్మతులు, తరగతి గది, వేదిక పునరుద్దరణ పనులతోపాటు మరుగుదొడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయలు పూర్తి కావడంతో వాటిని బుధవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ మహీంద్రా ట్రాక్టర్ ప్లాంట్ హెడ్ వివిఎస్ రామ్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య ఉంటుందని, ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. అందుకు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను సర్కారు బడుల్లో చేర్పించాలని కోరారు. రేజింతల్ ప్రైమరి స్కూల్, ఉరద్దు మీడియం పాఠశాలల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. అంతకు ముందు పాఠశాలల అభివృద్ధి కి కృషి చేసిన మహీంద్రా ట్రాక్టర్ ప్లాంట్ బృందానికి పాఠశాల అద్యాపక బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహీంద్రా ట్రాక్టర్ ప్లాంట్ బృందం, పాఠశాల హెచ్ఎం గురునాథ్, అద్యాపకులు వెంకట్ రెడ్డి, సంగమేశ్వర్, జైసింగ్ , క్రిష్ణ, శ్వేత, గ్రామస్తులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక....!

**- మున్సిపల్ సిబ్బంది అభివృద్ధి పనులపై దృష్టి పెట్టాలి**
**- మున్సిపల్ సిబ్బందికి దిశనిర్దేశం**
**మున్సిపల్ చైర్మన్ అశోక్**



**కోహిర్, మేజర్ న్యూస్ :**
కోహిర్ మున్సిపాలిటీ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని నూతన మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ మున్సిపల్ సిబ్బందికి దిశనిర్దేశం చేశారు. బుధవారం కోహిర్ మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటి అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. కోహిర్ మున్సిపాలిటీ నూతనంగా ఏర్పాటు కావడంతో కొన్ని సమస్యలు ఉంటాయని వాటిని అధికమించి మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులను పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తామన్నారు. ముందుగా ప్రతి వార్డులో వీధి లైట్లు వేసి సమస్య పరిష్కరించాలని అధికారులను చైర్మన్ ఆదేశించారు. ఏ వార్డులోకూడ డ్రైనేజి పెరుకపోయి సమస్య రాకుండ చూడాలని ఎక్కడకూడా జిల్లా మున్సిపల్ అధికారులతో చర్చించి మున్సిపల్ భవన నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. వచ్చే ఐదు సంవత్సరాలలో కోహిర్ మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామన్నారు. వివిధ పనుల కొరకు మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన ప్రజలకు అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ హన్నాన్ జావీద్ కౌన్సిలర్ లు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాలను పరిశీలించిన సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి.ప్రదీప్ కుమార్

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం డివిజన్ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి.ప్రదీప్ కుమార్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎప్పటికప్పుడు స్వచ్ఛత పనులను చేపట్టాలని సూచించారు. రోడ్లు, మురుగునీటి కాలువలలో పోగైన చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు భాగస్వాములు కావాలని స్థానికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డి ఈ వెంకటరమణ, ఎస్ డబ్ల్యూ ఎం ఏఈ తిరుమలేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, వార్డుల ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా ఉత్సవ విగ్రహాల ఊరేగింపు మహోత్సవం

**భక్తి పరవశ్యంలో మునిగిన జిన్నారం పట్టణం**
**నాలుగు రోజులపాటు ప్రతిష్టాపన ఉత్సవాలు**



**జిన్నారం మేజర్ న్యూస్:**
జిన్నారం మున్సిపల్ పరిధిలోని తాంబేలు గుట్టపై జీవన జ్యోతిర్లింగ శివాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా బుధవారం సాయంత్రం విగ్రహాల శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలకగా, భక్తులు కోలాటాలు, భక్తి గీతాలతో గ్రామంలో ఊరేగించారు. ఆధ్యాత్మిక శోభతో జిన్నారం వీధులన్నీ భక్తి పారవశ్యంలో మునిగిపోయాయి. నాలుగు రోజులపాటు ఉదయం సాయంత్రం హోమాలు ప్రత్యేక పూజలతో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలను నిర్వహించేందుకు ఆలయ కమిటీ సర్వం సిద్ధం చేసింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వివాహిత ఆత్మహత్య..

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**
అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీలో కుటుంబ కలహాల నేపథ్యంలో తీవ్ర మనస్థాపానికి గురైన, ఓ గృహిణి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.ఈ సంఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోనసీమ జిల్లా అలవరం మండలం కోటూరు పాడు, గ్రామానికి చెందిన దుర్గ (40) ఆమె మేనత్త కుమారుడైన వెంకటేశ్వరరావుతో 26 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. బతుకుదెరువు కోసమే బీరంగూడ కు వచ్చి శ్రీరామ్ నగర్ కాలనీలో ఇల్లు నిర్మించుకొని స్థిరపడ్డారు. ఆమె భర్త వెంకటేశ్వర రావు కార్పెంటర్గా పనిచేస్తూ జీవనం గడుపుతున్నారు. వీరికి సతీష్ (22) సాయి కృష్ణ (20) ఇద్దరు కుమారులు ఉన్నారు పెద్ద కుమారుడు కార్ డ్రైవర్ గా పనిచేస్తున్నారు. చిన్న కుమారుడు డెలివరీ బాయ్ గా పనులు చేస్తున్నాడు. కొద్ది రోజులుగా దంపతులు మధ్య కుటుంబ విషయమై తరచూ గొడవలు జరుగుతున్నాయి,మంగళవారం ఎవరూ లేని సమయంలో భార్యాభర్తల మధ్య మరోసారి వాగ్వాదం జరిగింది. ఎవరూ లేని సమయంలో భార్యాభర్తల మధ్య జరిగిన గొడవను తలచుకొని తీవ్ర మనస్థాపానికి గురైన దుర్గ బెడ్ రూమ్ లోకి వెళ్లి ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకుంది. భర్త ఇంటికి వచ్చి తలుపులు తీసేసరికి ఉరివేసుకొని కనపడడంతో ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు అని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## కూరగాయల మార్కెట్ ప్రారంభం

**కొండాపూర్ మేజర్ న్యూస్**
మల్కాపూర్ గ్రామంలోని టీచర్ కాలనీ వద్ద నూతన కూరగాయల మార్కెట్‌ను తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై. ప్రభు, సర్పంచ్ అనిల్ పాల్గొన్నారు.మార్కెట్ ప్రారంభోత్సవం అనంతరం నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ మల్కాపూర్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజలకు తాజా కూరగాయలు సులభంగా, సముచిత ధరలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. గ్రామ అభివృద్ధికి అందరూ సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజల సహకారంతో మండల అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఇంచార్జ్ నరసింహారెడ్డి, ఉపసర్పంచ్ ప్రవీణ్, వార్డు మెంబర్లు సమాధానం అనిల్. ఫయిం, హస్కర్, అనంత్. దశరథ్. ప్రవీణ్ సొసైటీ మాజీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, అనంత్, ఆంజనేయులు, మోహన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు



# ఘనంగా వీడ్కోలు సమావేశం





**రాయికోడ్, సూర్య మేజర్ న్యూసు**

మండలంలోని హుల్గేరా గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా ఏడవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించడం జరిగింది అలాగే మరికొన్ని రోజులలో పదవి విరమణ చేయబోతున్న రాయికోడ్ మండల విద్యాశాఖ అధికారి మానయ్య గారికి పాఠశాల తరపున సన్మానించి వారి సేవలను కొనియాడడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో పాంపాడ్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సంగీత మేడం రాయికోడ్ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస్ హోల్గెర పాఠశాల ప్రధానో పాధ్యాయులు అఖిలేష్ , ఉపాధ్యాయుల కోటేశ్వర్, శ్రీదేవి, సౌమ్య ఔరంగానగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, తెలుగు పండిత్ రమేష్, శ్రీహరి,, శివాజీ పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ నాయకుడు...పొన్న శంకర్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు!

## ముస్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమి కోసం పనిచేయడమే కారణం

## విలేకరుల సమావేశంలో వెల్లడించిన పార్టీ సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఎం. జార్జ్



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పొన్న శంకర్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నామని సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఎం.జార్జ్ బుధవారం మీడియాకు వివరించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ కు వ్యతిరేకంగా పనిచేసిన కారణంగా పొన్న శంకర్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంతకిషన్, సంగారెడ్డి మున్సిపల్ వైస్ ఛైర్మన్ షఫీ హాఫీజ్, పార్టీ సీనియర్ నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, మహేష్ ముదిరాజ్, కౌన్సిలర్శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**పార్టీ వ్యతిరేక కార్యకలాపాలే కారణం!**

"గతంలో ఎంఎల్ఏ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీకి పొన్న శంకర్ రెడ్డి వ్యతిరేకంగా పని చేశారు. అప్పుడే సస్పెండ్ చేసినప్పటికీ, అధిష్టానం దగ్గరకు వెళ్లి క్షమాపణలు కోరారు. దీంతో సస్పెన్షన్ ఎత్తి వేశారు. కానీ ఆయన అన్నకొడుకు12వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ టికెట్ పై పోటీ చేసిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా శంకర్ రెడ్డి పని చేశారు. పోతిరెడ్డిపల్లిలోని మూడు వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి కారణమయ్యారు. కాంగ్రెస్ పార్టీకి నష్టం చేసే దిశగా పనిచేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీ నుంచి పొన్న శంకర్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నా"మని జార్జ్ స్పష్టం చేశారు.

# ఎస్ ఎస్ పి పరిశ్రమ నిర్వాకం

## వాతావరణం లోకి విషవాయువులు విడుదల

## స్థానికుల ఆరోగ్యాలపై ప్రభావం



**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపల్ పారిశ్రామికవాడలోని ఎస్ ఎస్ పి పరిశ్రమ నిబంధనలు ఉల్లంఘిస్తూ యదేచ్ఛగా ఘన వ్యర్థాలను బహిరంగ ప్రదేశంలో పారబోసి నిప్పు అంటించారు.వాయు కాలుష్యం, రసాయన విశా వాయువులను వాతావరణం లోకి ప్రతిరోజు తెల్లవారుజామున విడుదల చేయడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విష వాయువులు గాల్లోకి చేరి ఉక్కిరి బిక్కిరి అవుతున్నామని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎస్ ఎస్ పి పరిశ్రమ వ్యవహారం పై తీవ్ర అగ్రహాన్ని వ్యక్తం చేశారు. వాతావరణం లోని మార్పులు అదులుగా చేసుకొని పరిశ్రమల యజమాన్యం ఇటువంటి చర్యలకు పాల్పడుతుందని తీవ్రంగ మండిపడుతున్నారు. పరిశ్రమలకు వెళ్లే కార్మికులకు, స్థానిక ప్రజలకు ముక్కుపూటలు అదిరేలా వాయు కాలుష్యాన్ని విడుదల చేస్తున్నారు.విషవాయువులు వ్యాపించాయని తమ ప్రాణాలతో చెలగాటమాడుతున్న పరిశ్రమల పై పిసిబి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు.

# బీఆర్ఎస్ నుంచి కిరణ్, శ్రీనివాస్ సస్పెన్షన్

## పార్టీ వ్యతిరేక చర్యలపై నిర్ణయం

**కొండాపూర్ మేజర్ న్యూస్**

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో కొనసాగుతూ పార్టీకి వ్యతిరేకంగా కార్యకలాపాలు నిర్వహించిన అనంతసాగర్ గ్రామానికి చెందిన వార్డు మెంబర్ బాస్ కిరణ్, పార్టీ నాయకుడు బాస్ శ్రీనివాస్‌లను పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు మండల అధ్యక్షుడు విఠల్ తెలిపారు.అనంతసాగర్ గ్రామంలోని బీఆర్ఎస్ నాయకులపై బూతు మాటలు, పరుష పదజాలంతో మాట్లాడటం పార్టీ నియమావళికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ఈ విషయమై జిల్లా పార్టీ అధ్యక్షుడికి స్థానిక నాయకులు ఫిర్యాదు చేయగా, వారి ఆదేశాల మేరకు కిరణ్, శ్రీనివాస్‌లపై సస్పెన్షన్ చర్యలు తీసుకున్నట్లు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై ఇకముందు కూడా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ఖేడ్ మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన నాగేష్ షేట్కార్ ను సన్మానించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా కమిటీ సభ్యులు

**నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీ పరిధిలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షేట్కార్ స్వగృహంలో బుధవారం ఆత్మీయ వాతావరణంలో మర్యాదపూర్వక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన నాగేష్ కూమార్ షేట్కార్ ను నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వైస్ చైర్మన్ వై. పండరి, జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ప్రభాకర్, న్యాల్‌కల్ మండల అధ్యక్షులు నవీన్ కుమార్ మరియు కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

# విద్యుత్ ఘాతంతో మేకలు మృతి



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

షెడ్డులో అనుమానాస్పద స్థితిలో మంటలు చెలరేగి పలు మేకలు మృతిచెందిన సంఘటన రాయికోడ్ మండలంలోని నాగ్వార్ గ్రామంలో మంగళవారం నాడు అర్ధరాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే నాగ్వార్ గ్రామానికి చెందిన వడ్ల వీరన్న కు చెందిన 25 మేకలను రోజు మాదిరి తన షెడ్డులో కట్టేసి ఇంట్లో పడుకున్నాడు రాత్రి సమయంలో అకస్మాత్తుగా విద్యుత్ ఘాతంతో మంటలు చెలరేగి 6 మేకలు మృతి చెందగా పలు మేకలకు తీవ్ర గాయాలయ్యాయని,మంటలను గమనించి ఆర్పేందుకు ప్రయత్నించిన ఫలితం లేకుండా పోయిందని తనకు ప్రభుత్వం తరపున తగిన సహాయం అందించాలని యజమానికోరారు.ఈ సందర్భంగా సమాచారం అందుకున్న ఆర్ఐ శ్రీకాంత్,అధికారులు,గ్రామ సర్పంచ్ గురుదాస్, ఉప సర్పంచ్ జయశ్రీ,పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.

# నేటి నుంచి మల్లికార్జున స్వామి జాతరోత్సవాలు

**మునిపల్లి మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని కంకోల్ – మొగ్దుంపల్లి గ్రామాల సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయ జాతరోత్సవాలు ఈనెల 19వ తేదీ నుంచి 22వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకలకు హాజరు కావాలని ఎమ్మెల్సీ అంజిరెడ్డికి, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డిలకు ఆహ్వాన పత్రికను బుధవారం బీజేపీ మండల కమిటీ అందించింది. అలాగే స్వామివారి ఆలయ ప్రతిష్టాపన వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. బీజేపీ మండల అధ్యక్షుడు నాగిశెట్టి, జిల్లా నాయకుడు రామ్ రఘు, గ్రామ పెద్దలు చంద్రశేఖర్ పటేల్,రాచన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఆరాధన ఉత్సవాలు




**వట్టిపల్లి, సూర్యా మేజర్ న్యూస్.**
వట్టిపల్లి మండల కేంద్రంలో తేదీ, 16బి 0 2బి 20 26 నుండి 18బి02బి 26 వరకు, హాజరత్ సయ్యద్ ఖాజా ఆ యాజ్ చిస్తి యున్న యాబి ప్రభువరేన్యుల 40వ, ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహించినారు. గురుభక్తులు, భక్తులు తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ జాతరలో అన్ని శాఖలు ప్రజలకు ఇబ్బంది కలుగకుండా అన్ని సౌకర్యములు కల్పించినారు. అన్నదాన కార్యక్రమం జరిగినది .విద్యుత్ శాఖ, పోలీసు శాఖ, ఆరోగ్య శాఖ వారు చాలా జాగ్రత్తలు తీసుకున్నారు .ఎస్సై లవ కుమార్, సీఐ అనిల్ కుమార్, మాట్లాడుతూ! జాతరలో ఎలాంటి అవాంచనీయసంఘటనలు .దొంగతనాలు జరగకుండా జాగ్రత్త పడినట్లు తెలిపినారు. ట్రాఫిక్ నిబంధనలు కట్టుదిట్టంగా ఏర్పాటు చేసినారు. ప్రశాంతంగా జాతర ముగిసినందుకు సహకరించిన ప్రజలకు ,నాయకులకు, వివిధ శాఖల సిబ్బందికి, సిఐ అనిల్ కుమార్, ఎస్సై లవ కుమార్, కృతజ్ఞతలు తెలిపినారు. మండలంలో ,ప్రతి గ్రామంలో, నూతన సర్పంచులు చొరవ తీసుకొని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని, దొంగతనాలు అరికట్టాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ అనిల్ కుమార్ ,ఎస్సై లవ కుమార్, పోలీస్ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

# రబ్బి పంటల వివరములు నమోదు.



**వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్.**
వట్టిపల్లి మండలంలోని మేడికుంద గ్రామంలో రబ్బి పంటలు శనగ, జొన్న, కుసుమ, నల్ల కుసుమ, ఉల్లిగడ్డ, వివరములు 18- 0- 26 నాడు నమోద్ చేసుకున్నట్లు ఏవో శ్రీనివాస్ రెడ్డి ,ఎఇఓ కళ్యాణ్ తెలిపినారు. ఈ ధాన్యాన్ని సిసిఐ లో ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకొనుటకు సులభంగా ఉంటుందన్నారు .రైతులు సీబీఐ లో అమ్ముకొని లాభం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఓ కళ్యాణ్ తో పాటు ,ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు, మాజీ ఎంపిటిసి శంకరప్ప, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# క్రీడలతో యువతకు నూతన ఉత్సాహం



## వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్

**కొండాపూర్ మేజర్ న్యూస్**
మండల కేంద్రమైన కొండాపూర్ గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను అలవేణి నరసింహారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మాజీ పి.ఎస్.సి.ఎస్.సి చైర్మన్ మాణిక్ రెడ్డి, కొండాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, వార్డ్ మెంబర్లు ముజీబ్, మై బెల్లీ మల్లేష్, రాజు తదితర కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు హాజరై క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక దృఢత్వానికి ఎంతో ఉపయోగపడతాయని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేం దుకు క్రీడలు దోహదపడతాయని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో ఇలాంటి టోర్నమెంట్‌ల నిర్వహణ ద్వారా యువతలో ప్రతిభ వెలికితీసే అవకాశం కలుగుతుందని తెలిపారు. గ్రామ యువత ఉత్సాహంగా పాల్గొని పోటీలను విజయవంతం చేశారు. క్రీడాస్ఫూర్తితో, స్నేహపూర్వక వాతావరణంలో టోర్నమెంట్ కొనసాగుతోంది.

# ఉచిత పశువైద్య శిబిరం పాడి పశువుల సంరక్షణ

**కొండాపూర్ మేజర్ న్యూస్**



, కొండాపూర్ మండలంలోని చర్ల గోపులారం గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మహేశ్వరి సతీష్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పశువైద్య నిపుణులు డాక్టర్ ఖాన్ షాహిన్ బేగం పశువులకు గర్భకోశ చికిత్సలు, సాధారణ వైద్యం, కృత్రిమ గర్భాధారణ సేవలు అందించారు. దూడలకు నట్టల నివారణ మందులు, పాలు పెరుగుదలకు మినరల్ మిక్చర్ మరియు అవసరమైన ఔషధాలు పంపిణీ చేశారు.సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి పశువులకు ముందస్తు టీకాలు వేయించడం ద్వారా రోగాలను నివారించవచ్చని తెలిపారు. పుట్టిన దూడలకు ప్రతి నెలా క్రమం తప్పకుండా నట్టల నివారణ మందులు వేయడం వల్ల 70 శాతం వరకు దూడల మరణాలను తగ్గించవచ్చన్నారు. "నేటి దూడలే రేపటి పాడి పశువులు" అని, రాబోయే రోజుల్లో పాలకు అధిక డిమాండ్ ఉంటుందని ప్రతి కుటుంబం ఒకటి రెండు పశువులు పెంచుకుంటే ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చని రైతులకు సూచించారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**అందోల్ మేజర్ న్యూస్ :**
స్వయం పరిపాలన దినోత్సవని ఆందోల్ మండల పరిధిలోని తాడ్మాన్నూరు గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై బోధించారు. ఈ కార్యక్రమంలో ఎన్.సంజన, ప్రధానో పాధ్యాయురాలుగా.. డి ఈఓ శ్రీజ, ఎంఈఓ గా సియాన్, ఉపాధ్యాయులుగా బి రిత్విక్, బి సాత్విక్, అభినయశ్రీ, హరిప్రియ, సుమయ్య తహరీన్, నిషాత్ ఫాతిమా, శివ, మనోజ్, సంజిత్ కుమార్, ముజామితి, అబ్దుల్సఫాన్, అవంతిక, శివానీ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్ అభినందించారు.



# ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసిన ప్రజల 13 వ వార్డ్ కౌన్సిలర్ బేగరి వీణ కిరణ్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**




అత్యధిక మెజార్టీతో గెలిపించిన 13వ వార్డు ప్రజలకు కౌన్సిలర్ వీణ కిరణ్ కృతజ్ఞతలు తెలియజేసారు. బుధవారం వార్డులో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభ లో కౌన్సిలర్ వీణ కిరణ్ మాట్లాడుతూ వార్డును అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని జగ్గారెడ్డి ఆశీస్సులతో వార్డు కు నిధులు తెచ్చి మౌలిక వసతులు, పారిశుధ్యం, వీధి లైట్లు, సి సి రోడ్లు అభివృద్ధి చేస్తామని ఆమె అన్నారు. మున్సిపల్ ఛైర్పర్సన్ వనిత సంతోష్ మాట్లాడుతూ వార్డుకు నిధులు మంజూరు చేసి సకల సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘు, రాష్ట్ర యువజన సంఘాల అధ్యక్షులు కూన వేణు, వార్డులో గెలుపుకు కారణం అయిన మహేందర్ రెడ్డి,వార్డు యువకులు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన

**కొండాపూర్ మేజర్ న్యూస్**
మండల పరిధిలోని చెర్ల గోపులారం గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సౌమ్యశ్రీ, ఏఈ పీఆర్ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ మహేశ్వరి సతీష్, వార్డ్ మెంబర్లు పట్నం సురేష్, నవీన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా రూ.10 లక్షల వ్యయంతో నూతన మహిళా సమాఖ్య భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. డ్వాక్రా మహిళలకు సొంత భవనం ఏర్పాటు చేయడం ద్వారా వారి సమావేశాలు, కార్యకలాపాలకు సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ప్రేమానందం, కిష్టయ్య, రాములు, రవి మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు



# గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా



**కొల్చారంమేజర్ న్యూస్.....**

మెదక్ జిల్లాకొల్చరంమండలం గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని కొల్చారం మండలంలోని రాంపూర్ గ్రామ సర్పంచ్ నెల్లిరాజు సంగమేశ్వర్ తెలిపారు . బుధవారం కొల్చారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో దోమల నివారణ కోసం నూతనంగా స్ప్రే పంపు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యం దోమల నివారణ లేకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉండేవిధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని తెలిపారు అన్ని వార్డులో దోమల రాకుండా స్ప్రే చేయడం జరిగిందని పేర్కొన్నారు అలాగే తాగునీరు పారిశుద్ధ్యం తో పాటు వీధి దీపాలు గ్రామంలో సమస్య లేకుండా చేశానని తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామస్తుల జంగిడి పోచయ్య మోహన్ రవి ముదిరాజ్ నెల్లి నరసింహులు ఏసు మధు రామ్ దాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ సంగమేశ్వర్ తెలిపారు బుధవారం కొల్చారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో దోమల నివారణ కోసం నూతనంగా స్ప్రే పంపు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యం దోమల నివారణ లేకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉండేవిధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని తెలిపారు అన్ని వార్డులో దోమల రాకుండా స్ప్రే చేయడం జరిగిందని పేర్కొన్నారు అలాగే తాగునీరు పారిశుద్ధ్యం తో పాటు వీధి దీపాలు గ్రామంలో సమస్య లేకుండా చేశానని తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామస్తుల జంగిడి పోచయ్య మోహన్ రవి ముదిరాజ్ నెల్లి నరసింహులు ఏసు మధు రామ్ దాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# కొండపోచమ్మ రిజర్వాయర్ నుండి హల్దీ ప్రాజెక్ట్ కు తక్షణం నీటి విడుదల చేయాలి:

**- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

**కొల్చారంమేజర్ న్యూస్.....**



మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని కొండపోచమ్మ రిజర్వాయర్ నుండి హల్దీ ప్రాజెక్ట్ కు తక్షణం నీటి విడుదల చేయాలని ఇరిగేషన్ మంత్రి తో ప్రత్యేకంగా మాట్లా డారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిని సానుకూలంగా స్వీకరించిన మంత్రి సంబంధిత అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా, ఎమ్మెల్యే ఇరిగేషన్ అధికారులతో కూడా ప్రత్యేకంగా మాట్లాడి నీటి విడుదల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. దీంతో రాబోయే 23 రోజుల్లో నీటి విడుదల జరిగే అవకాశం ఉంది. ఈ చర్య వల్ల నర్సాపూర్ నియోజకవర్గంలోని అనేక మంది రైతుల పంటలు నష్టపోకుండా రక్షించబడతాయి ఎమ్మెల్యే తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**ఆర్టీసీ బస్సు డ్రైవర్ మరియు ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల......**

**ఆర్టీసీ బస్సు డ్రైవర్ పై మరియు ట్రాక్టర్ డ్రైవర్ పై చట్టరీత్యా చర్య తీసుకోవాలని మృతురాలి భర్త దీప్లా విజ్ఞప్తి....**



**కొల్చారంమేజర్ న్యూస్.....**

మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని రంగంపేట గ్రామ శివారులో ఆర్టీసీ బస్సు ట్రాక్టర్ ను ఓవర్టే క్ చేయడంతో మోటార్ సైకిల్ పైకి దూసుకెళ్లిన ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల మహిళ మృతి చెందిన సంఘటన బుధవారం ఉదయం జరిగింది. కౌడిపల్లి మండలంలోని వెంకటాపూర్ ఎర్ర మట్టి తాండ కు చెందిన నునావత్ శాంతి భర్త దీప్లా పత్తి చేను వద్దకు వెళ్లి పనులు ముగించుకొని ఇంటికి చేరుకోవడానికి వస్తుండగా రంగంపేట శివారు వద్ద ఆర్టీసీ బస్సు డ్రైవర్ అతివేగంగా నడుపుతూ ముందు వెళ్తున్న ట్రాక్టర్ ను ఓవర్ టెక్ చేసే క్రమంలో ట్రాక్టర్ డ్రైవర్ కూడా అతివేగంగా నడపడంతో రోడ్డు పక్కన వెళుతున్న మోటార్ సైకిల్ పైకి ట్రాక్టర్ దూసుకెళ్లింది మోటార్ సైకిల్ పై ఉన్న నునావత్ శాంతి (50) పై నుంచి ట్రాక్టర్ టైర్ వెళ్లడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె భర్త దీప్ లకు గాయాలయ్యాయి. మృతురాలి భర్త జీప్ల ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్సై మహమ్మద్ మోహినుద్దీన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జోలికి వస్తే ఖబర్దార్

**తూప్రాన్, మేజర్ న్యూస్:**

- బీఆర్ఎస్ నేత రవీందర్ గౌడ్ పై విరుచుకుపడ్డ కాంగ్రెస్ నాయకులు
- అధికార పార్టీ నాయకుల కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదు
- తూప్రాన్ మున్సిపల్ కౌన్సిలర్ రాముని గారి స్వప్న నాగరాజ్ గౌడ్, మైనార్టీ నాయకులు ఉమర్

మున్సిపల్ ఫలితాల రోజు కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పై బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రవీందర్ గౌడ్ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకుగాను కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ రాముని గారి స్వప్న నాగరాజ్ గౌడ్, నాయకులు చిట్టి మిల్ల అనిల్ మైనార్టీ నాయకులు ఉమర్, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నాయకుల జోలికి వస్తే ఊరుకునేది లేదని రవీందర్ గౌడ్ ను హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ పార్టీ వారిని ఓడించేందుకు విశ్వ ప్రయత్నాలు చేసిన నువ్వు నర్సారెడ్డిని విమర్శించే హక్కు లేదని మరోసారి నర్సారెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తూప్రాన్ లో తిరగనివ్వమని, అభివృద్ధి పైనే దృష్టి సారించాలని అధికార పార్టీ తో మంచిగా ఉండి తూప్రాన్ మున్సిపాలిటీ అభివృద్ధి చేయాలని యూత్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. బిజెపి కౌన్సిలర్ సహకారంతో గద్దెనెక్కిన నీవు అధికార పార్టీ నాయకులను విమర్శించే హక్కు లేదన్నారు. దీంతో బీఆర్ఎస్, బీజేపీ ల ఫెవికాల్ బంధం బట్టబయలయ్యిందన్నారు.



# విద్యార్థులే ఉపాధ్యులైన వేళ

**రామాయంపేట, మేజర్ న్యూస్**



రామాయంపేట మున్సిపల్ పరిధిలోని కోమటిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో విద్యార్థులే ఒక రోజు పాటు ఉపాధ్యులై తమ తోటి వారికి పాఠాలు చెప్పారు. ఇందులో డీఈఓ అజయ్, ఎం ఈ ఓ గా రాహుల్, హెచ్ ఎం గా అఖిల్ ,ఉపాధ్యాయులుగా మధుప్రియ,అర్చన,రాధ, జయేందర్ సింగ్, వికాస్,రాము,పవన్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యవతి,ఉపాధ్యాలు శైలజ,స్వప్న, శ్రీధర్ రావు లు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం సపరిపాలన దినోత్సవం

**రామాయంపేట మేజర్ న్యూస్**

అక్కన్నపేట ప్రాథమిక పాఠశాల బీసీ కాలనీలోస్వయం సపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందని నవీన్ రత్నాకర్ అన్నారు . ఈ కార్యక్రమంలోడీఈఓ గా జే సాత్విక, ఎంఈఓ గా బి. రాహుల్ ప్రధానోపాధ్యాయులుగా ఆర్. హర్షవర్ధన్ ఉపాధ్యాయులుగా సమన్విత, ప్రణతి, లాస్య, విగ్నేష్ లు పాల్గొనడం జరిగింది. కార్యక్రమం అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్ మరియు ఉపాధ్యాయులు రమేష్ స్వప్న పిల్లలను అభినందించరూ

# కారు ప్రమాదంలో బీసీవై పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వనపర్తి రోహిత్ గుప్తా మృతి

**కొల్చారంమేజర్ న్యూస్........**

మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలోఅతివేగంగా వస్తున్న కారు చెట్టును ఢీకొట్టడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బుధవారం తెల్లవారుజామున కొల్చారం శివారులో హైదరాబాద్ ప్రధాన రహదారిపై జరిగింది. ప్రత్యక్ష సాక్షులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మెదక్ పట్టడానికి చెందిన వీవీ సిల్క్ యజమాని, బీసీవై పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వనపర్తి రోహిత్ గుప్తా, తన స్నేహితుడు కామారెడ్డి జిల్లాకు చెందిన విజయ్ తో కలిసి విజయవాడలో జరిగిన బిసివై పార్టీ బీసీ సింహ గర్జన కార్యక్రమానికి హాజరై తిరిగి మెదక్ కు వస్తున్న క్రమంలో రోహిత్ నడుపుతున్న కారు రోడ్డు ప్రక్కన ఉన్న చెట్టుకు ఢీ కొట్టి పక్కనే ఉన్న కోసి వేసిన చెట్టు మొదలుపయి నుండి కిందికి వెళ్ళింది. ఈ ఘటనలో రోహిత్ గుప్త అక్కడికక్కడే మృతి చెందగా విజయ్ కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రుని 108 సహాయంతో మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుని కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కొల్చారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# బిల్లు రద్దు కై ఉద్యమిస్తూనే,చట్టాన్ని రక్షించుకోవాలి



**రామాయంపేట మేజర్ న్యూస్**

ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశంలో డి బిఎఫ్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న కూలీల లో కలవడం జరిగిందాని డి బి ఎఫ్ సంజీవ్ అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ కూలీల హక్కులను హరిస్తుందని, కూలీల గొంతును నొక్కేందుకే వీబీ గ్రామ్ జీ బిల్లు 2025 ను తీసుకువస్తుందని,బిల్లు రద్దుకై ఉపాధి హామీ కూలీలు ఐక్యంగా ఉద్యమించి,ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకోవాలని డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు కూలీలకు పిలుపునిచ్చారు.సోమవారం నాడు నిజాంపేట మండలం వెంకటాపూర్ కె గ్రామంలో ఉపాధి హామీ పనుచేస్తున్న కూలీలను కలిసి చట్టానికి జరిగే నష్టాలను వివరిస్తూ చట్టాన్ని కాపాడుకోవాలని కోరారు.కేంద్రములో అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఉపాధి హామీ చట్టాన్ని అడుగడుగున ఉల్లంఘిస్తూ కూలీల హక్కులను పూర్తిగా తీసివేస్తూ పనికి దూరం చేయడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు.ఉపాధి హామీ చట్టాన్ని యదవిధంగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దేశంలో వామపక్షాలు, సామాజిక శక్తుల తీవ్రమైన ఒత్తిడితో వచ్చిన యంజి ఎన్ అర్ ఇజిఎను తీసివేసేందుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని అన్నారు.కూలీలకు పని హక్కులను కల్పించిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి విబి గ్రామ్ జి బిల్లు 2025 పేరుతో కేంద్ర ప్రభుత్వం ముందుకు రాబోతుందన్నారు.దేశంలో రైతాంగ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా దేశంలోని రైతాంగం ఐక్య పోరాటం చేసి నల్ల చట్టాలను రద్దు చేసుకున్నారన్నారు. నాటి రైతుల స్ఫూర్తితో కూలీలు పోరాటం చేసి ఉపాధి హామీ పని హక్కులను రక్షించుకొవాలన్నారు. దేశ వ్యాప్తంగా 33 కోట్ల కూలీల హక్కులను కాల రాస్తున్న బిజెపికి వ్యతిరేకంగా కూలీలు ఉద్యమించి తమ హక్కులను కాపాడుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరిత మధుసూదన్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ కైలాస్, డి బిఎఫ్ మండల అధ్యక్షులు బ్యాగరీ చంద్రం, ఉపాధి హామీ కూలీలు మహిళలు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు....

## రామాయంపేట ఎస్సై బాలరాజు....

**రామాయంపేట మేజర్ న్యూస్**



విద్యార్థులు కష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు ఉంటుందని రామాయంపేట ఎస్సై బాలరాజు అన్నారు . బుధవారం రామాయంపేట పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకొని కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. చెడు అలవాట్లకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. మంచి విద్యార్థులతో స్నేహం పెంచుకోవాలని ఆయన తెలిపారు. నేటి సమాజంలో ఎంతో మంది విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇంటర్మీడియట్ దశ విద్యార్థులకు ఎంతో కీలకమన్నారు. ప్రతి సబ్జెక్టు పై పూర్తి అవగాహన కల్పించుకొని మంచి ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఉన్నత లక్ష్యంతో ముందుకు పోతే ఏదైనా సాధించవచ్చని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రథమ సంవత్సరంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ చేతుల మీదుగా నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, హిమజ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ మల్లేశం, కళాశాల లెక్చరర్లు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్ద శంకరంపేట మండల సర్పంచ్ ల ఫోరం నూతన కార్యవర్గం ఎన్నిక.

**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్**



పెద్ద శంకరంపేట మండలం సర్పంచ్ల ఫోరం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా బూరుగుపల్లి సర్పంచ్ కలాలి పెరుమాళ్ గౌడ్ ఉపాధ్యక్షులుగా కోలాపల్లి సర్పంచ్ రోమాల సాయిలు. ప్రధాన కార్యదర్శిగా మల్కాపూర్ సర్పంచ్ రాజేశ్వరి సుభాష్. కోశాధికారుగా కే వెంకటాపూర్ సర్పంచ్ ఎర్రోళ్ల విట్టల్. సంయుక్త కార్యదర్శిగా ఇసుక పాయల తాండ సర్పంచ్ కవిత. సలహాదారులుగా చిలపల్లి సర్పంచ్ కవిత ప్రశాంత్ రెడ్డి లతో కార్యవర్గం ఎన్నుకున్నారు..

# మధ్యాహ్న భోజనం పై రాష్ట్రస్థాయి అధికారి రాజశేఖర్ పరిశీలన.

**పెద్ద శంకరంపేట్ . మేజర్ న్యూస్**



మధ్యాహ్న భోజనం సంబంధించి పెద్ద శంకరంపేట మండల పరిధిలోని జి వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాలలో రాష్ట్రస్థాయి అధికారి రాజశేఖర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మధ్యాహ్న భోజనానికి సంబంధించిన స్టాక్ రిజిస్టర్ టెస్ట్ రిజిస్టర్ అటెండెన్స్ రిజిస్టర్ తల్లిదండ్రుల సమావేశానికి సంబంధించి న రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మధ్యాహ్న భోజన కార్మికులతో వేరువేరుగా చర్చించారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నారా లేదా అని అంశంపై ఆయన పరిశీలించారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని పాఠశాల ఎఎంసి చైర్మన్ కు సూచించారు. విద్యార్థులకు తప్పనిసరిగా నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశం ప్రధానోపాధ్యాయురాలు కావ్య ఎమ్మార్సీ సిబ్బంది సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్.

**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్**

పెద్ద శంకరంపేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్టును బుధవారం విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వెంకటేశం మాట్లాడుతూ 8 9 తరగతికు సంబంధించి ఆయా పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ పరీక్షలలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజప్ప ఉపాధ్యాయులు ప్రవీణ్ శ్రీనివాస్ రేణుక ఉదయ్ కుమార్ రవి రాధాకృష్ణ సౌజన్య గంగాధర్ విద్యార్థులు పాల్గొన్నారు.



# భూ భారతి సర్వేతో భూ సమస్యలకు పరిష్కారం

## రికార్డులన్నింటినీ ఆధునికరించడానికి భూముల రీ సర్వే
## భూ సమస్యలు తీర్చేందుకే భూముల రీ సర్వే
## భూముల రీ సర్వేకు ప్రజలు సహకరించాలి
## సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఎడి కిషన్



**కౌడిపల్లి మేజర్ న్యూస్:**
భూ భారతి సర్వే తో భూ సమస్యలను పరిష్కరించడం తోపాటు రికార్డులన్నింటినీ ఆధునికరించడానికి భూముల రీ సర్వే చేయడం జరుగుతుందని మెదక్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఏడి కిషన్ గ్రామస్తులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని పాంపల్లి గ్రామంలో భూభారతి భూములు రీ సర్వే గ్రామసభ అవగాహన సదస్సును గ్రామ సర్పంచ్ పెరుమండ్ల కాడి యశోద బాలకృష్ణ అధ్యక్షతన సమావేశాన్ని (తాత్కాలిక) గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మెదక్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఎడి కిషన్ నర్సాపూర్, ఆర్డీవో మైపాల్ రెడ్డి, డిఐ రాంరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తాసిల్దార్ కృష్ణ మాట్లాడుతూ భూముల రి సర్వే ద్వారా గ్రామాల్లో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని సర్వేకు వచ్చిన అధికారులకు గ్రామస్తులు సహకరించాలని అన్నారు. అనంతరం ఏడి కిషన్ మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం భూభారతి 2025 చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందని దీంతో



గ్రామాలలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం జరుగుతుందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎప్పుడో 100 సంవత్సరాల క్రితం భూ సర్వే నిర్వహించారని మన తెలంగాణ రాష్ట్రంలో నిజాం కాలంలో సర్వే జరిగిందని అదే సర్వేతో నేటికీ కొనసాగుతుందని అన్నారు. దీంతో కొన్ని రికార్డులు కనిపించక అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు మళ్లీ తిరిగి ప్రభుత్వం ఆ రికార్డులన్నింటినీ ఆధునికరించడానికి భూముల రీ సర్వే కార్యక్రమాన్ని తేవడం జరిగిందన్నారు. డిజిటల్ సర్వే తో ఎంతో ప్రయోజనం ఉంటుందని దీని ద్వారా రైతులకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలేత్తవని అన్నారు. సర్వే అధికారులు గ్రామంలో సర్వే నిర్వహించినప్పుడు రైతుకు సంబంధించిన భూమి వివరాలు సంబంధిత దస్తావేజులను అధికారులకు అందజేయాలన్నారు. పొజిషన్ చూసి గ్రామసభల ద్వారా కొత్త సర్వేనెంబర్ డిజిటల్ పాస్ బుక్కులు మ్యాప్ తో సహా అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే మొదట గ్రామ శివారు వ్యవసాయ భూమి, గ్రామ కంఠం, మూడు భాగాల్లో డిజిటల్ సర్వే నిర్వహిస్తారన్నారు. గ్రామాల్లో ఇంటి స్థలల విషయంలో సర్వే నాడు గ్రామస్తులు విధిగా ఉండి పొజిషన్ సంబంధిత పత్రాలు అధికారులకు అందించాలన్నారు. దీంతో సర్వే అనంతరం కొత్త ఇంటి నెంబర్లను ఇంటి స్థలాల టైటిల్ ఓనర్ షిప్ రైట్ అందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం గ్రామాలలో పొజిషన్ పట్టా సాదాభాయినామా ఇలా అనేక రకాల ఇబ్బందులు ఉన్నాయని డిజిటల్ సర్వే తో గ్రామస్తులు పూర్తిస్థాయి సహకార సహకారాలు సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. సర్వేకు సహకరించి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని గ్రామస్తులకు సూచించారు అనంతరం అధికారులను గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీ ఓ రామారావు ఆర్ ఐ విజయలక్ష్మి,, సర్వేయర్ మొగులయ్య , పంచాయతీ కార్యదర్శి జ్యోతి, జిపిఓ వేణుగోపాల్, గ్రామ ఉపసర్పంచ్ గాదే సత్యనారాయణ, వార్డు సభ్యులు నాయిని కృష్ణ గౌడ్, పాము సత్యనారాయణ, పాం శోభ, గాదే రాకేష్ సదశివపల్లి సర్పంచ్ బోయిన వీరయ్య , మాజీ సర్పంచ్ పాంఢ్ర నర్సింగరావు, పాంపల్లి గ్రామ పెద్దలు, యువకులు రైతులు పాల్గొన్నారు.




## పండగలు శాంతియుతంగా జరుపుకోవాలి
### హద్నూర్ ఎస్ఐ సుజిత్

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**



రాబోయే శివాజీ జయంతి, రంజాన్ పండుగలను దృష్టిలో పెట్టుకొని పండుగలను శాంతి యుతంగా జరుపుకోవాలని హద్నూర్ ఎస్ఐ సుజిత్ సూచించారు. శివాజీ జయంతి, రంజాన్ పండుగలను పురస్కరించుకొని బుధవారం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన హిందు, ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి సమావేశంలో సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రాబోయే శివాజీ జయంతి, రంజాన్ పండుగలు జరుపుకోనున్న సందర్భంగా భద్రత, బందోబస్తు పరంగా ఎలాంటి సమస్యలు రాకుండా హిందు, ముస్లింలు శాంతి యుతంగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ రెండు పండుగల దృష్ట్యా పోలీసు బందో బస్తు పటిష్టంగా ఉంటుందన్నారు. ఈ విషయాన్ని గుర్తించి పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ సుజిత్ సూచించారు.

## ఆరుర్ గ్రామపంచాయతీలో పర్యటించిన గ్రూప్-1 అధికారులు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



గ్రూప్-1 అధికారులు మంగళవారం& బుధవారం మండల పరిధిలోని ఆరుర్ గ్రామాన్ని సందర్శించి గ్రామాల్లోని అభివృద్ధి పనులను పరిశీలించారు వివిధ శాఖలకు చెందిన అధికారులు =సశీ స్థాయి అధికారి వెంకటేష్ ప్రసాద్ మున్సిపల్ అధికారి ఫణి గోపాల్ , డీస్పీలు నరేష్ కుమార్ యశశ్విని, కవిత పర్యటించారు. క్షేత్రస్థాయిలో అమలవుతున్న పథకాలపై ఆరాతీశారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, తాగునీరు, మురుగు కాల్వలు, పారిశుధ్య నిర్వహణను అడిగితెలుసుకున్నారు. కూలీలతో ముఖా ముఖిగా చర్చించారు. డంపింగ్ యార్డు, పల్లెప్రకృతివనాలను, వైకుంఠ ధామాలను సందర్శించారు. కార్యక్రమంలో ఇ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ నాయికోటి లావణ్య -మధు ఉపసర్పంచ్ విఠల్ పంచాయతీ కార్యదర్శి మల్లేశం గౌడ్, మాజీ సర్పంచ్ మధు వార్డుసభ్యులు, ఖఅఎ అంగన్వాడీ ఆశ గ్రామ ప్రజలు తదితరులు ఇ కార్యక్రమం లో పాల్గొన్నారు

## ఇంటింటికి వెళ్లి పన్ను వసూలు

**జిన్నారం మేజర్ న్యూస్:**
బొల్లారం డివిజన్ పరిధిలో ఆస్తిపన్ను వసూళ్ల ప్రక్రియ నేపథ్యంలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు అధికారులు, సిబ్బంది బృందాలుగా ఏర్పడి పన్నులు వసూలు చేస్తున్నారు. డివిజన్ అభివృద్ధిలో పన్నుల వసూళ్లే కీలకమని సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అధికార యంత్రాంగం పన్ను చెల్లింపుదారులను కోరుతున్నారు. ఆయా వార్డులలో పలు బృందాలు ఇంటింటికి వెళ్లి ఆస్తి పన్ను వసూలు చేశారు. ఆస్తి పన్నుతోపాటు కులాయి, తదితర పన్నులను వసూలు చేస్తూ ముందుకు వెళ్తున్నారు. పన్ను వసూళ్ల ప్రక్రియకు గృహ యజమానులు సహకరించాలని అధికారులు కోరుతున్నారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు రఘురాం రెడ్డి సునీత స్వప్న కార్యాలయ సిబ్బంది సురేష్ పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

